# ప్రజల మాట ప్రగతి బాట

## సిద్దిపేట నియోజకవర్గం



సిద్దిపేట : 15వ వార్డు ఇమాంబాద్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు



సిద్దిపేట : మున్సిపల్ మాజీ చైర్మన్‌కు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న సిద్దిపేట మున్నూరు కాపు సంఘం సభ్యులు



సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట కమాన్ : 2వ వార్డు హనుమాన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

# అభివృద్ధికే పట్టంకట్టండి

**మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు**

- నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం
- మంత్రి హరీశ్‌రావుకు పలు కుల సంఘాలు మద్దతు

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 23 : అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలో పలు వార్డుల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సిద్దిపేట ఆటో క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యులు మంత్రికి మద్దతు ప్రకటించారు. సిద్దిపేట పట్టణంలోని మున్నూరు కాపు సంక్షేమ భవన్‌లో నియోజకవర్గ మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సందర్భంగా సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావుకు మున్నూరు కాపులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మద్దతు పత్రాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సుకు అందజేశారు.



నంగునూరు : కొండంరాజ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ సత్యానందం



నారాయణరావుపేట: గుర్రాలగొందిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు




సిద్దిపేట : పట్టణంలో ఆటో డ్రైవర్ల ర్యాలీ

## ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి

సిద్దిపేట, నవంబర్ 23 : ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి మంత్రి హరీశ్‌రావు కృషిచేశారని, ఈ ఎన్నికల్లో హరీశ్‌రావుకు సిద్దిపేట హజ్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని హజ్ కమిటీ అధ్యక్షుడు తాహెర్ అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ముస్లిం జీవిత కాలంలో ఒక్కసారైనా మక్కాకు వెళ్లి హజ్, ఉమ్రా యాత్ర చేయాలన్న కోరిక ఉంటుందన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ముస్లిం మత పెద్దలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి మంత్రి తన సొంత డబ్బులతో ఏటా కొంతమందిని ఉమ్రా యాత్రకు పంపుతున్నారన్నారు. మనమందరం మంత్రికి అండగా నిలబడుదామన్నారు. కార్యక్రమంలో హజ్ సొసైటీ సభ్యులు సయ్యద్ కమ్రోద్దీన్, ఫరీదుద్దీన్, వాజీద్ పటేల్, సుబూర్, రియాజ్, అహ్మద్, ముస్తక్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హజ్ కమిటీ అధ్యక్షుడు తాహెర్, కమిటీ సభ్యులు

## నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా

సిద్దిపేట టౌన్, నవంబర్ 23 : బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా విధించామని సీపీ శ్వేత గురువారం తెలిపారు. పట్టణంలోని సాజిద్‌పురాకు చెందిన జావిద్ ఖురేషి పశువులను కొనుగోలు చేసి మాసం విక్రయిస్తున్నాడు. ఐదు నెలల క్రితం ఖురేషిపై కేసు నమోదు చేసి సిద్దిపేట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని తెలిపారు. ఖురేషి బైండోవర్ నింబంధనలను ఉల్లంఘించి మళ్లీ పశువుల వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున అతడిని తహసీల్దార్ ఎదుట హాజరు పర్చామని.. విచారణ జరిపిన తహసీల్దార్ రూ.50వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 23 : ప్రజాస్వామ్య దేశంలో ఓటు కీలకమని.. ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి అన్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే ఫొటోలు, వీడియోలను తీసి సీ–విజిల్ యాప్ పంపించాలని సూచించారు.

## సీఎం కేసీఆర్‌కే ముస్లింల మద్దతు

**బీఆర్‌ఎస్ సీనియర్ నేత సుల్తాన్ ఆరీఫ్ ఎక్బాల్**




సమావేశంలో మాట్లాడుతున్న సుల్తాన్ ఆరీఫ్ ఎక్బాల్

సిద్దిపేట టౌన్, నవంబర్ 23 : రాష్ట్రంలోని ముస్లింలదరూ బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేత సుల్తాన్ ఆరీఫ్ ఎక్బాల్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో గురువారం ముస్లిం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ముస్లింలు సంతోషంగా ఉన్నారన్నారు. ముస్లిం సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపారన్నారు. ముస్లింకు మంచి చేసిన బీఆర్‌ఎస్‌ను గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇబ్బాతుల్లా ఖురేషి, అలీముద్దీన్, సజ్జు, అఫ్రోజ్‌ఖాన్ ఉన్నారు.



ఆభ్యర్థులతో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు వెంకదేశ్‌బాబు

## అభ్యర్థులు వ్యయం వివరాలు తెలుపాలి

**సిద్దిపేట అసెంబ్లీ వ్యయ పరిశీలకుడు వెంకదేశ్‌బాబు**

సిద్దిపేట, నవంబర్ 23 : సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వ్యయ పరిశీలకుడు వెంకదేశ్‌బాబు ఆధ్వర్యంలో రెండో సమావేశం సిద్దిపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ నెల 18న నోటీసులు ఇచ్చిన అభ్యర్థులందరూ హాజరై తమ వ్యయ వివరాలు సమర్పించారు. క్రిమినల్ కేసుల సంబంధించి ఇండిపెండెంట్ అభ్యర్థి తన వివరాలను ప్రచురించినందుకు అతడికి నోటీసులు ఇచ్చారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి రమేశ్‌బాబు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాజశేఖరవర్మ, అభ్యర్థులు, అభ్యర్థుల తరపున ఏజెంట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.